ఆంధ్రజ్యోతి

Sunday, August 23, 2015

# ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవంలో గోల్డ్‌మెడల్స్ ప్రదానం



**రాయదుర్గం:** ట్రిబుల్ ఐటీ స్నాతకోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది. గోల్డ్‌మెడల్స్ సాధించిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్ ప్రదానం చేశారు. విద్యార్థుల ఉల్లాసం, ఉత్సాహం స్నాతకోత్సవంలో వెల్లువిరిసింది. ఈ సందర్భంగా మనూ విశ్వనాథన్, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) అనే కేరళవిద్యార్థి మాట్లాడుతూ..స్వతహాగా ఐటీ కంపెనీ పెట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ఇక్కడి క్యాంపస్ వాతావరణం నేను గోల్డ్‌మెడల్ సాధించేందుకు తోడ్పడింది. ఫ్యాకల్టి, సహ విద్యార్థులు అందించిన సహకారంతో దీన్ని సాధించానని గర్వంగా చెప్పగలను. సి.హెచ్.శ్రీనివాస్‌వంశీ, ఎంటెక్ ఇన్ సీఏఎస్ విద్యార్థి మాట్లాడుతూ.. ఈ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌లో నూతన సాంకేతిక విధానాలను అమలుపర్చడం వల్ల తక్కువ ఖర్చుతో నాణ్యమైన నిర్మాణాలను చేపట్టే ఆవిష్కరణలకు నాందిపలుకుతానని అన్నారు. ప్రొఫెసర్స్ సహకారం ఎంతో ఉందన్నారు.



గోల్డ్‌మెడల్స్ సాధించిన విద్యార్థులు